◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

NEED 24 NEWS
నీడ్ 24 న్యూస్
ప్రతి వార్త, ప్రతి నగరం

◆ ADVT ◆
ఇక్కడ ప్రకటన
98700 06472 · need24.digital

DIGITAL E-PAPER

PRGI APPLICATION UNDER PROCESS
Application No. T/GJ/2026/0619/2304/1577

GST
GSTIN 24CINPG0564Q1ZT

UDYAM REGISTERED
UDYAM-GJ-14-0003714

◆ DIGITAL NEWS NETWORK ◆
భారత విశ్వసనీయ బహుభాషా డిజిటల్ న్యూస్ నెట్‌వర్క్
11+ Languages | 24×7 Live | e-Paper Daily

మా App డౌన్‌లోడ్ చేయండి
Download on the App Store
GET IT ON Google Play

www.need24.digital
info@need24.in
+91 98700 06472
FOLLOW US:

తేజ్ | సటీక్ | నిష్పక్ష | జనహిత్ మే | సచ్ కీ ఆవాజ్ | జన-జన్ కీ ఆవాజ్ | నిడర్ పత్రకారితా

ANDHRA PRADESH | నీడ్ 24 న్యూస్ · ప్రతి వార్త, ప్రతి నగరం | 16 November 2026

సంకాడ సర్పంచ్ బరిలో కూటమి అభ్యర్థి ఊలం ఈశ్వర్ రావు.. అభివృద్ధే ప్రధాన అజెండా! గ్రామ సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని వెల్లడి



సంకాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో జనసేన ,తెలుగుదేశం, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఊలం ఈశ్వర్ రావు నిలిచారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యాలుగా ప్రకటిస్తూ ప్రజల మద్దతు కోరుతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యల పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుధ్యం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రతి గ్రామానికి సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేయాలనే సంకల్పంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు.మన గ్రామం , మన అభివృద్ధి, మన భవిష్యత్తు అనే నినాదంతో ప్రజల ఆశీర్వాదం కోరుతూ ఊలం ఈశ్వర్ రావు ఎన్నికల బరిలో ముందుకు సాగుతున్నారు.

— Reporter Lammasingi Raju

SPORTS

సింగసముద్రం నీటి విడుదల కోసం ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీలో రైతుల పెద్ద సమావేశం



రేపు ఉదయం 9:30 గంటలకు ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ సమావేశ గదిలో రైతులందరూ హాజరుకావలసినట్లు పంచాయతీ సర్పంచ్ పాలకవర్గం ప్రకటించింది. సింగసముద్రం నీళ్లు విడుదల చేసి రాబోయే వరి నాట్లకు ఉపయోగించాలనే లక్ష్యంతో, ఎల్లారెడ్డిపేట, బొప్పాపూరు, కోరుట్ల పేట, నారాయణపూరు గ్రామాల రైతులు కలిసి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తారు.

ఈ సమావేశంలో ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున రైతులు పాల్గొనబోతున్నారు. వారు కలెక్టర్ కార్యాలయానికి సమర్పించడానికి పత్రాన్ని సిద్ధం చేసి, సింగసముద్రం నీటి విడుదలకు అవసరమైన అధికారిక అనుమతి కోరుతున్నారు.

పంచాయతీ సర్పంచ్ ఎలగందుల నర్సింలు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు. రైతులు తమ పంటల కోసం అవసరమైన నీటి సరఫరా పొందేందుకు, ఈ వినతి పత్రం ద్వారా సంబంధిత అధికారులను ఒత్తిడి చేయాలని ఆశిస్తున్నారు.

— Pothula Gandhi Babu

దొడ్డికొండ సర్పంచ్ ఎన్నికలపై వైసీపీ నేత వంతల చంటిబాబు దృష్టి.. భార్యను బరిలో దింపేందుకు కసరత్తు



జీకే వీధి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలవడంతో రాజకీయ నేతలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇందులో భాగంగా వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు దొడ్డికొండ పంచాయతీలో రాజకీయ సమీకరణాలపై దృష్టి సారించారు. తన సతీమణిని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయించాలనే ఆలోచనతో గ్రామ పెద్దలు, యువతతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించి, ఎన్నికల్లో అందరూ సహకరించాలని కోరారు. దీనికి గ్రామ పెద్దలు, యువత సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అయితే అభ్యర్థిత్వంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.పార్టీ కోసం తాను చేసిన సేవలను గుర్తించి వైఎస్సార్‌సీపీ అధిష్ఠానం తమకు మద్దతు ఇస్తుందనే ఆశాభావాన్ని చంటిబాబు వ్యక్తం చేసినట్లు తెలిసింది. దామనాపల్లి పంచాయతీ రాజకీయ పరిణామాలపై కూడా స్థానికంగా ఆసక్తికర చర్చ సాగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ మండలంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

— Reporter Lammasingi Raju

జీకే వీధిలో పంచాయతీ ఎన్నికల సందడి.. తొలిరోజే 16 నామినేషన్లు దాఖలు!



జీకే వీధి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో రాజకీయ సందడి నెలకొంది. తొలిరోజు మండలవ్యాప్తంగా సర్పంచ్ స్థానాలకు 6, వార్డు సభ్యుల స్థానాలకు 10 చొప్పున మొత్తం 16 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీఓ రమణబాబు వెల్లడించారు.

పంచాయతీల వారీగా నామినేషన్ల వివరాలు:

సర్పంచ్ స్థానాలకు గూడెంకొత్తవీధిలో 2, సంకాడ, రింతాడ, వంచుల, ఈదారకొండలో ఒక్కొక్కటి చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. వార్డు సభ్యుల స్థానాలకు ఈదారకొండలో 5, గూడెంకొత్తవీధిలో 3, పెదవలస, రింతాడలో ఒక్కొక్కటి చొప్పున నామినేషన్లు వచ్చాయి.ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని ఎంపీడీఓ తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏకగ్రీవంగా ఎన్నికయ్యే గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహకాలు అందిస్తున్న నేపథ్యంలో గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఏకగ్రీవ ఎన్నికలకు సహకరించాలని ఆయన కోరారు. ఎన్నికలు జరిగే పక్షంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఎంపీడీఓ రమణబాబు పిలుపునిచ్చారు.

— Reporter Lammasingi Raju

కూటమి అభ్యర్థి నారాయణమ్మకు నేతల అండదండలు.. గెలుపే లక్ష్యంగా మద్దతు వెల్లువ!



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థి కంకిపాటి నారాయణమ్మకు మద్దతుగా టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు ముందుకొచ్చాయి. ఆమెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఎన్నికల్లో విజయాన్ని అందించాలని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశాయి.ప్రజాసేవను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల బరిలో నిలిచిన నారాయణమ్మ గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని కూటమి నాయకులు పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు మహిళల ఆత్మగౌరవం, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే సంకల్పంతో ఆమె ముందుకు సాగుతున్నారని తెలిపారు.

రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో నారాయణమ్మను గెలిపించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కూటమి నాయకులు, కార్యకర్తలు కోరారు.

— Reporter Lammasingi Raju

జీకే వీధిలో ఎన్నికల ఏర్పాట్లపై అధికారుల నిఘా.. నామినేషన్ కేంద్రాల్లో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీలు



జీకే వీధి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. ఇందులో భాగంగా తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు ,మండలంలోని రింతాడ, పెదవలస నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.మొదట రింతాడ కేంద్రాన్ని తనిఖీ చేసి, నాలుగు గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ, హెల్ప్ డెస్క్ నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం పెదవలస కేంద్రాన్ని సందర్శించి రెండు పంచాయతీల నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలు, నామినేషన్ల నమోదు విధానంపై వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తూ, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు తహసీల్దార్ సూచించారు.

— Reporter Lammasingi Raju

వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం.. సాంబశివరావుకు నాయకుల మద్దతు



వంచుల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. వైఎస్సార్‌సీపీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గమ్మెల సాంబశివరావుకు మద్దతుగా పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమావేశమై ఎన్నికల కార్యాచరణపై చర్చించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి అవసరాలపై నాయకులు ప్రధానంగా దృష్టి సారించారు. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. పంచాయతీలోని అన్ని గ్రామాలకు సమానంగా అభివృద్ధి ఫలాలు అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.రానున్న ఎన్నికల్లో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని నాయకులు కోరారు.ఈ సమావేశంలో బొబ్బిలి లక్ష్మణ్, వంతల అరుణ్ కుమార్, ఏ.ఎం. మజీద్, అంజి, గమ్మెల జోగిరాజు, మాజీ ఎంపీపీ బోయిన కుమారి, వనపల రాజేష్, వనపల కాసులమ్మ, అరడ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

— Reporter Lammasingi Raju

గూడెంకొత్తవీధి సర్పంచ్ బరిలో పసుపులేటి నాగమణి.. వార్డు అభ్యర్థులతో కలిసి నామినేషన్లు! గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి..



అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెంకొత్తవీధి మండల కేంద్ర గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సందడి నెలకొంది. సర్పంచ్ అభ్యర్థిగా పసుపులేటి నాగమణి ఎన్నికల బరిలో నిలవగా, ఆమెకు మద్దతుగా వార్డు సభ్యుల అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలోని వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న నాడేల సత్యారావు, జర్తా భాస్కరరావు ఆదివారం తమ నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.సర్పంచ్ అభ్యర్థి పసుపులేటి నాగమణి మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.గ్రామ ప్రజల ఆశీస్సులు, సహకారంతో ఎన్నికల్లో విజయం సాధించి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు అభ్యర్థులు తెలిపారు.

— Reporter Lammasingi Raju

బోడుప్పల్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రోడ్డు ప్రమాదం.



బోడుప్పల్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రోడ్డుపై వేగంగా వచ్చిన బైక్, యాక్టీవా పై వెళ్తున్న మరో వాహనాన్ని వెనక నుంచి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో యాక్టీవా పై ఉన్న 50 ఏళ్ల మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. రోడ్ పక్కన ఆగి ఉన్న మరో రెండు వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. సంఘటన స్థలంలో ట్రాఫిక్ కు స్వల్ప అంతరాయం కలగ గా, స్థానికుల ప్రకారం ప్రమాదానికి యువకుల అతి వేగం కారణమని తెలుస్తుంది. గాయపడిన మహిళ ని స్థానికులు సమీప ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకుంటున్నారు.

— Kranthi Kumar, Hyderabad

బొజ్జుగూడలో వీవో భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్ నర్వటే ఈశ్వర్



ఇచ్ఛోడ: మండలంలోని దాబా (బి) గ్రామపంచాయతీ పరిధిలోని బొజ్జుగూడ గ్రామంలో మహిళా సంఘాల కోసం నూతన వీవో (విలేజ్ ఆర్గనైజేషన్) భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. సర్పంచ్ నర్వటే ఈశ్వర్ ప్రత్యేక పూజలు చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో మహిళా సంఘాల సభ్యులకు సమావేశాలు నిర్వహించుకోవడానికి, పొదుపు, రుణాలు, ఇతర సంఘ కార్యకలాపాలు కొనసాగించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీహరి, గ్రామ పటేల్ మెస్రం చిత్రు,జాదవ్ ఆనంద్ రావు, కాడ్డే మారుతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

LOCAL

కార్తీక మాసంలో పేరుపాలెం బీచ్‌లో అలల ఉప్పొంగి సందడి



కార్తీక మాసం ఆదివారం, మొగల్తూరు మండలంలోని పేరుపాలెం బీచ్‌లో అలలు పొంగి, సందర్శకులు ఆనందంగా గడిపారు.

జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు కుటుంబ సమేతంగా బీచ్కు తరలివచ్చారు. చిన్నారులు, యువత, పెద్దలు సముద్ర తీరం వద్ద సందడి చేశారు.

సముద్రంలో అలలు పొంగడంతో పర్యాటకుల్లో ఆనందం ఉప్పొంగింది. కార్తీక మాసం నేపథ్యంతో ప్రజలు బీచ్ వద్ద సముద్రపు అలల మధ్య ఆనందంగా గడిపారు.

బీచ్‌లోని సుందర దృశ్యాలు, శుభ్రమైన వాతావరణం, కుటుంబాల సంతోషం ఈ రోజున ప్రత్యేకంగా గుర్తించబడింది.

— Mantha Bhanuprakash

బిర్సా ముండా జయంతి వేడుకలు



సిరికొండ: ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగా, గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను సిరికొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

ఆదివాసీ సమాజం ఆయనను ప్రేమతో ధర్తీ ఆబా (భూమి తండ్రి) అని గౌరవంగా పిలుస్తుందని, ఆయన పోరాట స్ఫూర్తి, త్యాగం, సేవలు గిరిజన సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శమని ఆదివాసీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆదివాసీ నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

POLITICS

వేల్పూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా చిట్టూరి సునందను MLA ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రకటించారు



వేల్పూరు సర్పంచ్ బరిలో, కూటమి తరఫున చిట్టూరి సునందను గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు MLA ఆరిమిల్లి రాధాకృష్ణ అధికారికంగా ప్రకటించారు.

కూటమి నేతల నిర్ణయాన్ని వెల్లడిస్తూ, ఈ నిర్ణయం ప్రాంతీయ నాయకుల సమన్వయంతో తీసుకున్నట్లు రాధాకృష్ణ అన్నారు. ఎంపిక ప్రక్రియలో స్థానిక ప్రజల అభిప్రాయాలు, నాయకుల సలహాలు పరిగణనలోకి తీసుకున్నారని కూడా ఆయన పేర్కొన్నారు.

చిట్టూరి సునంద, తనపై నమ్మకంతో ఎంపిక చేసిన MLA ఆరిమిల్లి రాధాకృష్ణకు, అలాగే కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పూర్తి శ్రద్ధతో పనిచేయాలని వాగ్దానం చేశారు.

— Mantha Bhanuprakash

అభ్యర్థిగా ముక్కలి కళ్యాణి! గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎన్నికల పోటీకి ప్రకటన



అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలో సర్పంచ్ ఎన్నికల రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా ముక్కలి కళ్యాణి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ శ్రేణుల సహకారంతో ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందించడంతో పాటు ప్రతి కుటుంబ సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అందరినీ కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.ఈ సందర్భంగా టీడీపీ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో ముక్కలి కళ్యాణికి మద్దతుగా నిలవాలని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆమెకు మద్దతు తెలియజేయాలని గ్రామ ప్రజలను కోరారు.

— Reporter Lammasingi Raju

సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న ముక్కలి మహేష్ కుటుంబం! విద్యార్థులు, యువత, మహిళలు, రైతులకు చేయూత.. పలువురి ప్రశంసలు



సామాజిక సేవే లక్ష్యంగా జీకే వీధికి చెందిన మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్ కుటుంబ సభ్యులు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ తమ సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యా సామగ్రి, యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. మహిళలకు చీరలు, జాకెట్లు అందజేయడంతో పాటు రైతులకు నాణ్యమైన అల్లం, పసుపు విత్తనాలు, వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు.విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపు, మహిళలకు అండగా నిలవడం, రైతులకు వ్యవసాయపరమైన తోడ్పాటు అందించడం వంటి కార్యక్రమాల ద్వారా ఈ కుటుంబం సమాజ సేవలో భాగస్వామ్యమవుతోంది.

రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వివిధ గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ముక్కలి మహేష్ కుటుంబం అందిస్తున్న సహకారం మరెందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడుతున్నారు.

— Reporter Lammasingi Raju

నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. చిన్నబాబుకు అరుదైన అవకాశం! 92.4 శాతం మార్కులతో ప్రతిభ చాటిన ఏకలవ్య విద్యార్థి.. జనజాతీయ గౌరవ దివస్ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం



అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతానికి చెందిన మెట్టపాటి చిన్నబాబు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. జనజాతీయ గౌరవ దివస్ సందర్భంగా న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి ఆయనకు ఆహ్వానం అందింది. మారుమూల గిరిజన గ్రామానికి చెందిన విద్యార్థికి ఈ అరుదైన అవకాశం లభించడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.జీకే వీధి మండలం వంచుల పంచాయతీ కొత్తపాలెం గ్రామానికి చెందిన స్వర్గీయ బుజ్జిబాబు, పార్వతమ్మ దంపతుల కుమారుడైన చిన్నబాబు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యనభ్యసించారు. హ్యూమానిటీస్ విభాగంలో 92.4 శాతం మార్కులు సాధించి తన విద్యా ప్రతిభను నిరూపించుకున్నారు.చిన్నబాబు సాధించిన ఈ ఘనత గిరిజన విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తోంది. పట్టుదల, కృషితో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన నిరూపించారని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా రమణ మాస్టారు, ముర్ల భూపతి, కొత్తపాలెం గ్రామస్థులు చిన్నబాబును అభినందించారు. ఆయనకు సహకరించిన ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

— Reporter Lammasingi Raju

గూడెంకొత్తవీధి సర్పంచ్ బరిలో నాగమణి.. కూటమి అభ్యర్థిత్వంపై ఆసక్తి! మాజీ ఎంపీటీసీగా అనుభవం.. సర్పంచ్ పీఠమే లక్ష్యంగా రాజకీయ అడుగులు



గూడెంకొత్తవీధి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు స్థానిక రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. టీడీపీ నాయకురాలు పసుపులేటి నాగమణి పోటీకి ఆసక్తి చూపుతుండటంతో పంచాయతీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. కూటమి తరఫున అభ్యర్థిగా అవకాశం దక్కించుకునేందుకు ఆమె ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.గతంలో గూడెంకొత్తవీధి ఎంపీటీసీగా పనిచేసిన నాగమణి ప్రస్తుతం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవంతో పాటు పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషించడం ఆమెకు రాజకీయంగా కలిసివచ్చే అంశాలుగా మద్దతుదారులు భావిస్తున్నారు.ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో నాగమణి ముందుకు సాగుతున్నట్లు సమాచారం. కూటమి ఉమ్మడి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.అయితే కూటమి అభ్యర్థి ఎంపికపై ఇంకా స్పష్టత రాకపోవడంతో స్థానికంగా ఉత్కంఠ నెలకొంది. నాగమణికి అవకాశం దక్కుతుందా? కూటమి నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అన్నది ఇప్పుడు గూడెంకొత్తవీధి రాజకీయాల్లో

జయశంకర్ భూపాలపల్లి లో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ కోట రాజబాబు గారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్ర కొమురయ్య గౌడ్, స్థానిక సి.ఐ శ్రీనివాస్, డి.సి.సి అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ విచ్చేశారు. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ యస్. ఆర్ రంగనాథన్ మరియు చాచా నెహ్రూ చిత్ర పటములకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనమయ్యింది.

విద్యార్థులకు విజ్ఞాన గనులైన గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, తల్లి తండ్రుల కలలను నెరవేర్చాలని డాక్టర్ రంగనాథన్ అభిప్రాయపడ్డారు. స్థానిక కౌన్సిలర్లు శ్రీమతి ఓరుగంటి రాధ, శ్రీమతి మేఘన శ్రీనివాస్, హనుమాన్ టెంపుల్ ఛైర్మన్ శ్రీ నాగపురి సమ్మయ్య, శ్రీ యం.డి అహ్మద్, శ్రీ కుసుమ కృష్ణ మోహన్, సంస్థ కార్యదర్శి శ్రీ యం రాజేంద్ర ప్రసాద్, లైబ్రేరియన్లు కృష్ణ, శారద, మరియు ఇతర పాఠకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

— Burra Kirankumara

AUTOMOBILE

ఇష్టారాజ్యంగా వాహనాల నడపకం: రవాణా నియమాలు ఉల్లంఘనపై హెచ్చరిక



ఇష్టారాజ్యంగా వాహనాలను నడిపే డ్రైవర్లు రవాణా నియమాలను విరుద్ధంగా పాటించకుండా, ఇతర రోడ్డు వినియోగదారులపై ప్రమాదకర పరిస్థితులను సృష్టిస్తున్నారు.

ఈ రకమైన నడపకం రోడ్డు ప్రమాదాల సంభావ్యతను పెంచి, గాయాలు, ఆస్తి నష్టాలు మరియు జీవన నష్టాలకు దారితీస్తుంది. పోలీసులు మరియు రవాణా అధికారులు ఈ పరిస్థితిని గమనించి, నియమావళి అమలు కోసం చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

అవగాహన పెంచి, ఇష్టారాజ్యంగా వాహనాలు నడపకూడదని స్పష్టంగా తెలియజేయడం అవసరం. బాధ్యతాయుత డ్రైవింగ్ ద్వారా రోడ్డు సురక్షతను మెరుగుపరచవచ్చు.

— సిద్దిపోగు వినోద్ కుమార్

బాలల దినోత్సవ శుభాకాంక్షలు



బాలలే దేశ భవిష్యత్తుకు పునాదులు. ప్రతి చిన్నారి ముఖంలో చిరునవ్వు వికసించినప్పుడే సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. పిల్లలకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం, మంచి వాతావరణం, సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత.

పిల్లల కలలను సాకారం చేస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహిస్తూ, ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జరుపుకునే బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.

మీ భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలని ఆకాంక్షిస్తూ...

ఇట్లు,

ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

ఎమ్మిగనూరు నియోజకవర్గం*.

— బోయ రాజు

విద్యాభివృద్ధిపై ప్రత్యేక బాలల గ్రామసభ



సిరికొండ: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరికొండ ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రత్యేక బాలల గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి మాట్లాడుతూ.. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. గ్రామసభలో బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, విద్యార్థుల సమస్యలు, పాఠశాల అభివృద్ధి, బాలల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. పిల్లల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ వారి హక్కులు, భవిష్యత్తు పట్ల సమాజం బాధ్యతగా ఉండాలని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్, ఉపాధ్యాయులు సుధారాణి, ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాష్, వార్డు సభ్యులు రామారావు, ముక్రం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

— M.SHIVA KUMAR

బాలల హక్కుల పరిరక్షణే లక్ష్యం.. ధాబా (బి)లో ప్రత్యేక బాలల గ్రామసభ



ఇచ్చోడ: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇచ్చోడ మండలంలోని ధాబా (బి) గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక బాలల గ్రామసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్వటే ఈశ్వర్ మాట్లాడుతూ.. బాలల అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించడం, వారి హక్కులపై అవగాహన పెంపొందించడం, ఉజ్వల భవిష్యత్తుకు సమాజం బాధ్యతగా నిలవడం ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పిల్లల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుని వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

— M.SHIVA KUMAR

తణుకు మున్సిపల్ ఎన్నికలలో జనసేన 12, బీజేపీ 3 వార్డులు, TDPకి 29

తణుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య వార్డుల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. మొత్తం 44 వార్డులకు జనసేనకు 12, బీజేపీకి 3 వార్డులు కేటాయించబడ్డాయి.

మిగిలిన 29 వార్డులు TDP అభ్యర్థులు పోటీ చేయాలని నిర్ణయించారు. కూటమి నేతల చర్చల అనంతరం ఈ పంపకాలు ఖరారయ్యాయి.

ఈ పంపకాలు నిర్ణయించబడిన తరువాత, ఆయా పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేపట్టాయి. జనసేన, బీజేపీ, TDP తమ తమ వార్డుల్లో ఉత్తమ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు సిద్ధమవుతున్నాయి.

తణుకు మున్సిపల్ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి, ఈ వార్డుల పంపకాలు ఎన్నికల వ్యూహంపై ప్రభావం చూపవచ్చు. పార్టీలు తమ అభ్యర్థుల ప్రచారాన్ని వేగవంతం చేయనున్నాయి.

— Mantha Bhanuprakash

LOCAL

పైడిపర్రు ఆలయంలో ఘనంగా నక్షత్ర హారతి వేడుక



పైడిపర్రు ఆలయంలో ఘనంగా నక్షత్ర హారతి వేడుక తణుకు మండలంలో నిర్వహించబడింది. శ్రీ బాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయంలో కొలువై ఉన్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారికి నక్షత్ర హారతి సమర్పించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ పూజలు చేశారు.

అనంతరం నక్షత్ర హారతి ఇచ్చి స్వామివారిని భక్తిప్రపత్తులతో కొలిచారు.

— Mantha Bhanuprakash

తణుకు మున్సిపల్ ఎన్నికలలో 44 వార్డులకు 11 కౌంటర్లు ఏర్పాటు, నామినేషన్లు శనివారం నుంచి స్వీకరించబడతాయి



తణుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, 44 వార్డులకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభించడానికి అధికారులు శనివారం నుంచి 11 కౌంటర్లను ఏర్పాటు చేశారు.

ప్రతి కౌంటర్కు నాలుగు వార్డులుగా విభజించబడింది, తద్వారా నామినేషన్ల సేకరణ సులభంగా జరుగుతుంది.

మున్సిపల్ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్లో మొదటి కౌంటర్కు 1 నుండి 4 వార్డులు, రెండో కౌంటర్కు 5 నుండి 8 వార్డులు కేటాయించబడినట్లు అధికారికంగా ప్రకటించారు.

— Mantha Bhanuprakash

POLITICS

తణుకు మున్సిపల్ ఎన్నికలలో 44 వార్డులకు నామినేషన్లు సమర్పించడానికి 11 కౌంటర్లు ఏర్పాటు



తణుకు మున్సిపల్ ఎన్నికల పరిధిలో 44 వార్డుల నామినేషన్ల స్వీకరణ కోసం అధికారులు శనివారం నుంచి 11 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్లు నామినేషన్ ఫార్ములను స్వీకరించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డాయి, తద్వారా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగుతుంది.

ప్రతి కౌంటర్కు నాలుగు వార్డుల బాధ్యత అప్పగించబడింది. మున్సిపల్ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్లో మొదటి కౌంటర్ 1 నుండి 4 వరకూ, రెండో కౌంటర్ 5 నుండి 8 వరకూ, మూడో కౌంటర్ 9 నుండి 12 వరకూ వార్డులను నిర్వహిస్తుందని అధికారులు తెలిపారు.

మిగిలిన 32 వార్డులకు కూడా సమానంగా కౌంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి, తద్వారా అన్ని వార్డుల నామినేషన్లు సమయానికి, సక్రమంగా స్వీకరించబడేలా చూసుకోవడం లక్ష్యంగా ఉంది. ఈ ఏర్పాటుతో ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత మరియు సౌలభ్యం పెరుగుతుందని అధికారుల అభిప్రాయం.

— Mantha Bhanuprakash